M· 3289

గోలకొండ పత్రిక

సంవత్సరమునకు	౬-౦-౦
ఆరుమాసములకు	౩-౦-౦
విడిపత్రిక	౦-౧-౦

విదేశములకు

సంవత్సరమునకు ౧౬ షిల్లింగులు	
ఆరుమాసములకు ౮ ,,	

షరా:— ఆరుమాసముల తక్కువ కాలపు చందాకు పత్రిక పంపబడదు.

గోలకొండపత్రిక

103283

ప్రతి సోమ, గురువారములందు వెలువడు జాతీయపత్రిక

సంపుటము ౧౨

హైదరాబాదు - దక్కన్ ౨౦ ఆజూర్ ౧౩౪౭ ఫ.
శా. శ. ౧౮౫౯ ఈశ్వరనామ సంవత్సర ఆశ్వీయుజ బ॥౯ సోమవారము

సంచిక ౪౭

రాజద్రోహ నేరవిచారణ

పోలీసు అభియోగము నుపసంహరించుకొనుట

నిందితుడు విడుదలచేయబడుట

('గోలకొండ' విలేఖరి)

భువనగిరి: ఆజూరు ౧౭

నేడు భువనగిరి తాలూకా మేజస్ట్రేటుగారు మౌల్వీ సయ్యదు మహమ్మదు మానూం అలీ సా॥ వారి సమక్షమునందు [illegible] రాజద్రోహనేరారోపణ అభియోగము విచారణకు వచ్చెను. నిందితుడగు బెల్లపుకొండ లింగయ్య గారు తమ న్యాయవాదితో సహా న్యాయస్థానమునందు హాజరుండిరి.

ఈ అభియోగమునందు అవలంబింపవలసిన [illegible]

[illegible]

పోలీసు నిగరాన్కార్ హైరపి కౌస, నిందితుని న్యాయవాది, నిందితుడు స్వయముగా హాజరున్నారు. విచారణ తేదిలోగా కోలనుపాక జాగీరుపోలీసు [illegible] అజూరు ౯వ తేదినాడు పంపిన (అభియోగమును) ఉపసంహరించుకొను రిపోర్టుపంపుకొనినారు. పోలీసు అభియోగమును నడుపదలచుటలేదు. ఈ న్యాయస్థానము ౧౩౪౬ ఫ. అబాన్ ౨౯వ తేదినాడు [illegible] దఫానుసరించిన నేరస్వరూపమునుబట్టి పోలీసువారు ఫోర్యముకల్పించుకొనవసరమిదని గావించినసూచనలచే, వల్ల [illegible]

[illegible]

దని తెలుపుచు, అభియోగము నుపసంహరించుకొనుట కాజ్ఞనొసగుటచే, కోలనుపాక పోలీసు అమీనులగు మౌల్వీ జియావుద్దీన్ హైదరుసా॥ దరఖాస్తు సమర్పించుకొనిరి.

ఇందుపై తాలూకా మేజస్ట్రేటుగారు దిగువ తీర్పు వొసగిరి.

[illegible]

నిందితుడగు బెల్లపుకొండలింగయ్య పోలీసు ఉపసంహార నివేదికననుసరించి విడుదలచేయబడవలయును. ఈనిరిననుసరించి విచారణ ముగింప బడవలయును.''

పాంఘాయియందు సమరము

పాంఘాయి ౨౭ అక్టోబరు

పాంఘాయికి యీశాన్యదిశయందు ఉమ్మెల్లదూరమునగలప్రదేశాలలో సమరము తీవ్రముగా జరుగుచున్నది. చీనావారు తమ సైనికబలమును హెచ్చించుచున్నారు. సహాయసైన్యము యథావిధిగా అందుచున్నది. చీనా జపానువారు ఉభయులు ప్రయత్నించుచున్నను యుద్ధయులకు లాభదాయకము గాజాలదని యుద్ధవివరములు గమనించు రాజకీయవేత్త లభిప్రాయ పడుచున్నారు.

స్పెన్ దేశ సేవకులోడిరా?

రోము ౨౭ అక్టోబరు

స్పెయిన్ సమస్య పరిష్కరింపబడినటుల గల [illegible]

[illegible]

కాశ్మీర ఖజానాలో ౪ మణుగుల బంగారము

లాహోరు ౨౭ అక్టోబరు

కాశ్మీర ఖజానాయందు నాలుగుమణుగుల బంగారము చేర్చబడినదని సివిల్ మిల్ట్రి గజెటు విలేఖరి శ్రీనగరంనుండి తెలుపుచున్నాడు. ఇది మక్కా వెళ్లుచున్న యాత్రికుండియులది. రెసిడెంటుగారి ఆజ్ఞపై వీరిని అనగరమునకు రప్పించి వీరిబంగారము ఖజనాయందుంచబడినది.

నవాధిపత్య మహాసభ

ఇటలీ పాల్గొనదు

లండన్ ౨౬ అక్టోబరు

ఆంగ్లేయ [illegible] సమావేశము [illegible]

[illegible]

జనరల్ ఫ్రాంకో విజయము

[illegible]

రాష్ట్రానికి రైతు వెన్నెముక వంటివాడు

రైతుకూ అధికారికీ, భూమికీ ఆకాశానికివున్నంతభేదం

వ్యవసాయశాఖాధ్యక్షులకొకమనవి

రాష్ట్రానికి రైతు వెన్నెముక (Back bone) దేశసౌభాగ్యమూ, ఔన్నత్యపతనాలూ, రైతుమీదనే ఆధారపడిఉన్నై. మన రాష్ట్రంలో, నాటికి ఎనభై జన బాహుళ్యం విద్యావలు కాకపోవడం చేత వస్తు పూరితాలైన పురాతనపద్ధతుల్నివదలి అధునిక పద్ధతు [illegible]

[illegible]

గాని, ఇంకాఏవైనా అసాధారణ పరిస్థితులు ఏర్పడ్డప్పుడుగాని, రైతువిధిగా అప్పుచేయవలసి వస్తూన్నది. ఈ ఋణ విమోచనానికి ఎన్ని టికీ దరిదాపు కానరాకుండుటచే నిరాశాపీడితుడైనరైతు, మనోదార్ఢ్యాన్ని, దేహదార్ఢ్యాన్ని కోల్పోయి నానాటికీ, క్రుంగి క్రృశించిపోతూన్నాడు. రాష్ట్రాభ్యుదయానికిమూలకందమైన రైతుల యీశోచనీయావస్థచూచిదయామయులైన శ్రీ నిజాంప్రభువరేణ్యులు కొంత భాగము శిస్తుల మాఫీల నిచ్చుటయేగాక సాలీనా కొమ్మిదిలక్షల రూప్యముల ఖర్చుపెట్టి వ్యవసాయశాఖ నేర్పాటుచేసి తద్వారా రైతుజనాభ్యుదయము నభిలషించినారు. ఏతచ్ఛాఖోద్యోగులు రాష్ట్రములోని మారుమూల గ్రామములోనికిని పోయి నవీనపద్ధతులపై సుకరమైన మార్గములతో వ్యవసాయమును చేసి, ఇతోధిక ఫలసాయము పొందునటుల రైతులను దివ్యప్రబోధము కలుగజేయ నాజ్ఞాపించినారు.

కాని, రైతుల దురదృష్టవశాత్తు శ్రీ ప్రభువరేణ్యులు ఏసదుద్దేశ్యముతో ఈ శాఖానిర్మాణ మొనర్చిరో అయుద్దేశ్యం పూర్తిగా నెరవేరకపోవడమేకాక రైతులపరిస్థితులు యథాతథంగానేఉన్నాయి. ఇందుకు ముఖ్యకారణము ఏతచ్ఛాఖలోని కొందరు ఉద్యోగులు రైతుల కలవరపెట్టుచున్న సమస్యను గుర్తింపకుండుటయే. రాష్ట్రముయొక్క అర్థికసౌధ పునాదులను కదల్చివేసూన్న రైతుల దుర్భరదీనావస్థ [illegible]

[illegible]

మలవదలి ఎన్నడైన దారాడు పోయినా మోటారు పోవునంతవరకే. ఇకనీను రైతులలో కలిసిమాట్లాడి వారికష్టసుఖాల్ని తెలిసికొనే అవకాశమేది?

ఇట్లని ఈశాఖలోనివారి నందరినినిందించుట నాయుద్దేశ్యము గాదు. వారిలోను రైతుజన [illegible]

[illegible]

అప్పుడే రైతు బాగుపడతాడు. ఋణభారంతో క్రుంగిపోతూన్నరైతు, జపాన్, అమెరికా, స్విట్జర్లండు, హాలెండు మొదలైనదేశాలలోని రైతులలో తలఎత్తుకొని తిరుగుతాడు. ప్రభుత్వమువారి సదాశయము నెరవేరుతుంది. రాష్ట్రము సుభిక్షమై భోగభాగ్యములతో తులతూగుతూ. నిత్యకల్యాణమూ, పచ్చతోరణమూ ఆయి అలరారుతుంది.

(ఒకరైతు)

భారతదేశ వివరములు గమనించు చుండుట

భారత చక్రవర్తి సుభాషితములు

లండన్ ౨౭ అక్టోబరు

నేడు పార్లమెంటు సమావేశము పూర్తియగుటచే రేపు (మంగళవారం) సమావేశమగును చక్రవర్తిగారి సందేశము లార్డుచాన్సలర్ హౌజ్ఆఫ్‌లార్డ్సునందు చదివి వినిపించెను.

హిజ్ మెజస్టి సామ్రాజ్యపు రాజభక్తిని ప్రశంసించుచు సామ్రాజ్య మహాసభను గౌరవించవలెను తెలిపిరి.

ఆంగ్లో యీజిప్షియన్ సంధిపై సంతసము వెలిబుచ్చుచు, చీనాజపాను సమరము, స్పెయిన్ కల్లోలమునందు జరిగిన ప్రాణనష్టములపై దుఃఖమువెలపుచు సమావేశము కానున్న నవాధిపత్యముల మహాసభ యీఘోరము అంతమొందించునని యాశించిరి.

ఈసంవత్సరము ఇండియా శాసనమునందే ర్పరచబడిన భారతరాష్ట్రముల స్వపరిపాలన బాధ్యత, బర్మాశాసనము అమలునకు దేబడినవి. రెండుదేశములందు జరుగుచున్న అభ్యున్నతి తిలకించుచున్నాను. అవలికాలములో ఫెడరేషన్ ఆఫ్ఇండియా పూర్తియగునని విశ్వసించుచున్నానని వివరపరచిరి.

సంస్థానప్రజల కర్తవ్యము

ప్రాణము నొసంగినైన పౌరసత్వప్రధాన హక్కులకు భంగము రానివ్వవలదు

బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనయే ముఖ్యోద్దేశము

("గోలకొండ" ప్రతినిధి)

మైసూరు అక్టోబరు ౨౭.

ఈనున్న సంస్థాన ప్రభుత్వమువారు కాంగ్రెసు నాయకులయెడ చూపుచున్న వినుఖత, నిర్బంధవిధానములవలన ప్రజలలో కాంగ్రెసు యెడ అభిమానము హెచ్చుచున్నది. ఇదివరకు తాటస్థ్యభావము వహించియున్న [illegible]

[illegible]

మహాత్ముని వలన మనకే గాక ప్రపంచమునకంతకు శాసనపూర్వకముగా తెలిసిన పద్ధతులను మనము సరిగా నెరవేర్చవలెను.

సత్యము, అహింస మన మతముగా నుండవలెను. శాంతియుతమైన, [illegible] అందొకిన మన నైతికశక్తియు నుండవలెను. [illegible]

[illegible]

సమర్థించిరని తెలియుచున్నది.

నారిమెన్‌గారు సంస్థానప్రజలకు సందేశమొసగుచు "సంస్థానప్రజలు బాధ్యతాయుత పరిపాలనాసిద్ధికై సంరంభము గావించవలయుననియు, కాంగ్రెసు ఆశయము సంస్థానములను తుదముట్టించుటకొరకు, సంస్థాన ప్రజలకు బాధ్యతాయుత పరిపాలన సిద్ధించునట్లు చేయుటయే. స్వదేశ సంస్థానములలో జాతీయ పతాక ప్రతిష్ఠాపన విషయమై అఖిల భారత కాంగ్రెసు సంఘమునందు చర్చించెదము." అని ప్రకటించిరి.

నెహ్రూగారికి ఆహ్వానము

అఖిలభారత కాంగ్రెసు మహాసభాధ్యక్షులగు పండిత జవాహర్లాలు నెహ్రూ గారికి మైసూరు సంస్థాన పరిస్థితులను ఆలోచించి అవసర సూచనల నొసగుటకై మైసూరు సంస్థానమునపక్షమున దివాన్ గారు ఆహ్వానించిరని "విశ్వకర్ణాటక" పత్రికయందు ప్రకటింపబడినది.

కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

"సోదరుడు భాగ్యంతరెడ్డు చేయబడినారు" ఆయన నన్ను కాంగ్రెసు అధ్యక్షునిగ నియమించెను. ఈపని చాలా పవిత్రమైనది.

కాంగ్రెసు హిందూ దేశమున ఉదార ధ్యేయమునకు సాంప్రదాయములను స్థాపించినది అసాంప్రదాయములనే మనము మైసూరునందు స్థాపించుట మన విధాయకము. భగవంతుడు నాకు ప్రసాదించిన జ్ఞానము ననుసరించి సేవల్లు గావింప ప్రయత్నింతును. కాంగ్రెసును బలవత్తరమైనదానిగను, ప్రజల వాంఛను దెలుపు శాంతిమార్గమును గావింపవలెనని నేను మనవి చేయుచున్నాను.

పాంసియందు జపానువారు ముందడుగిడుట

నాన్‌కింగ్ ౨౭ అక్టోబరు

పాంసీరాష్ట్ర పర్వతప్రాంతముకు సికోప్రదేశమును జపానువారు ఘోరద్వంద యుద్ధానంతరము చీనావారి అధీనమునుండి ఆక్రమించుకొనిరి. జపానురాష్ట్రపు ముఖ్యనగరముకు [illegible] యువాన్‌ఫోవైపు జపానువారు వెళ్లుచున్నటులను, యీప్రాంతము రెండు వారములనుండి సోషలిస్టు సైన్యము అడ్డగించుచున్నను, త్వరలో విరతాధీనముగు సూచనలు గోచరించుచున్నటుల జపానువార్తలు వివరపరచుచున్నవి.

బాంబుప్రేల్చుట

అక్కో: ౨౭ అక్టోబరు

నిన్నయొక్క నూరేగింపుపై బాంబువిసురుట వలన హమీదుల్ అన్సారి, ఘాజి (ఖురాయి ఖిద్మత్గార్) మొదలగు నలుగురికి గాయములు తగిలినవి. ఢిల్లీ అహరారు సేవకదళము, ఖురాయి ఖిద్మత్గార్ (పరిహాస్యుప్రాంతపు స్వచ్ఛంద సేవకదళము వారును [illegible] ఆసెంబ్లీయెన్నికలకై నగరము (బిజ్నూరు)లో తిరుగుచుండిరి. ఆసెంబ్లీఅభ్యర్థి ముస్లింలీగుపక్షపు అబ్దుల్‌ఫనీఖాన్ గృహముగలవీధికి యీయూరేగింపు చేరగనే చెలిపోయిన బాంబువిసురుటవలన ఆన్సారిగారి చేతికి బలమైనగాయమైనది. సేవకులలో మరిముగ్గురు గాయపడిరి. బాంబు విసరినవారిని పోలీసులుగాని పట్టుబడించినను చిక్కలేదు. గాయపడినవారలు హైవాస్పిటలునందు చేర్చబడిరి.

మా చారిత్రక పుట

అప్పయ్య దీక్షితుల మహిమ

కత్తులెత్తిన సైనికుల కరములట్లే నిలచుట

అప్పయ్యదీక్షితుని పే రెరుగని సంస్కృత విద్వాంసుడు, వేదాంతియు, విజ్ఞానపరిశ్రమజ్ఞుడు నుండడు. అప్పయ్యదీక్షితుడు అసామాన్య పండితుడు. అతడు రచించిన వ్యాఖ్యానములు, భాష్యములును, మూలగ్రంథములును మొత్తము ౧౦౪ గణనకు వచ్చుచున్నవి. వాటిలో "పరిమళ"మను వ్యాఖ్యానగ్రంథము అద్వైత సిద్ధాంత మూలకందములలో నొకటియగు "బ్రహ్మసూత్రముల" పలువురిచే రచింపబడిన "కల్పతరు"వు మున్నగు భాష్యముల నర్థముచేసి కొనుటకు యెంతో ఉపకారియై ప్రఖ్యాతి వహించియున్నది. అప్పయ్యదీక్షితుని ఈ పాండిత్య ప్రకర్షణకంటె మించిన అనిర్వచనీయ మహిమ యొకటి వారియందు దేదీప్యమానమగుచు ఆకాలమున కలుషితమైన దక్షిణదేశ జీవనము ను పవిత్రముచేసినది.

నిజముగ ఆకాలమునకు అంతటి మహిమగలవాడు అవసరమైయుండెను. అది అద్వైతా ద్వైత విశిష్టాద్వైత, వాదములవలన రాజసభలలో చెవులు గింగురుమనుచుండిన రోజులు, ప్రతివాడును తనమతమే గొప్పదనుచు, తనవాదపటిమనంతయు ఉపయోగించుచు, రాజాదరణమునుపొందుచు, తన పక్షము ను పోయి ముఖచేరి బలపరచుకొనుటకు వెనుదీయని రోజులు. దానికి ఎంత నీచకార్యము చేయవలసివచ్చినను సంకోచించనివారు.

అట్టిరోజులలో, నేటికి ౩౫౦ ఏండ్లకుపూర్వము అప్పయ్యదీక్షితులు ఉత్తర ఆర్కాటు జిల్లాలో ఆరణికి సమీపమున నొకగ్రామములో జన్మించెను. అతడు జన్మించినవంశము అనేకతరములనుండి బహుశ్రుతులను గనినట్టిది. అప్పయ్యదీక్షితుడును చిన్నప్రాయమందే సర్వతంత్ర స్వతంత్రుడై అద్వైతమార్గమును చేపట్టెను, కాని నిశ్చల శివభక్తుడు. గృహస్థధర్మమును యథావిధిగ నిర్వర్తించుచు, యజన యాజనాధ్యాపనములతోను గ్రంథ రచనలతోను కాలముగడపుచుండెను. కాలక్రమమున ఆతని పేరు దిగంతములందు వ్యాపించి, అనేక పండితులు వారియందు గౌరవభక్తులతో వారి నిదర్శించుకొని, సంశయ విచ్ఛేదము పొందుచుండెడివారు.

ఆప్రాంతమునకు చిన్నప్రభువగు చిన్నబొమ్మనికి అప్పయ్యదీక్షితునిపై గౌరవము హెచ్చుటతో, చిక్కు ప్రారంభమైనది. చిన్నబొమ్మని ఆస్థానములో తాతాచార్యుడప్పుడు ప్రసిద్ధికెక్కియుండెను. అతడు అప్పయ్యదీక్షితుని తరిమివేసినగాని తనకుమోక్షములేదని నిశ్చయించి, ఎన్నియోమార్గముల జూచెను కాని చేతకాలేదు. ఏమిచేయవలెను? తుదకు ఎంత కుట్రకన్నైనను చేయించవలచెను.

* * * *

అది అర్థరాత్రి. అంతటను నిశ్శబ్దము. అవేళ అప్పయ్యదీక్షితునికి రాజనగిరుకు రమ్మని పిలుపు! రాజాజ్ఞ, మరితప్పునా'

కాని దీక్షితుడు తొణకలేదు. ఆ గంభీర విగ్రహము అతిరయమున రాజమార్గముబట్టెను. ఎటుజూచినను చీమచిటుక్కుమనుట వినపడదు.

ఆగాఢాంధకారములో దీక్షితుని ధీరవిగ్రహము రాజ మందిరద్వారము చేరెను, ద్వారమువద్ద ఇరుప్రక్కల నక్కియుండి పహరా ఇచ్చుచుండిన సైనికభటులు ఒక్కుమ్మడి అతని శిరమును తెగవేయుటకు కరము లెత్తిరి. ఎత్తిన కరము లెత్తినటులే నిలచిపోయెను, మరలించుటకు వశముకాలేదు. దీక్షితుడు మందహాసముతో అభటులను దాటిపోయెను.

ప్రభువుకు దీక్షితునిరాక ఎరిగించబడెను. అతడు వెలుపటికివచ్చి చూడగా, తనగురువు. ఇది ఏమి యని అతని కాశ్చర్యముకలిగెను. "గురువర్యా ఈవేళప్పుడు రహస్య నాతో ఏమిపని వచ్చెను?" అని ఆశ్చర్యముతోనడిగెను. "మీ ఆహ్వానమునకు బదులు" అను గంభీరవచనముతో జవాబొసగెను.

ఆ ప్రభువు ఏమిదియని ఆశ్చర్యముతో దీక్షితునివెంట రాజద్వారమువరకు పోయెను. ఆ క్రూర కృపాణములనెత్తి పట్టుకొని, బొమ్మలవలె నిశ్చేష్టులై నిలచియుండిన సైనికులజూచి, ప్రభువు క్షణకాలము ఆశ్చర్యముతో మాటరాక, తుదకు "ఈ సైనికులిట్లేల బొమ్మలవలె నిలువబడియున్నారు?" అని అడిగెను.

"పాప ప్రయత్నమున కంగీకరించినందుకిది ఫలము. అయినను దిగులులేదు. రేపటికి అంతయు బాగగును." అని చెప్పి అప్పయ్య దీక్షితుడు, ప్రభువు సహాయముగ వచ్చెదననినను, అవసరములేదనుచు ఇంటికిపోయెను.

* * * *

ఇంతటిలో నిర్విణ్ణుడు కాలేదు తాతాచార్యుడు. విష్ణ్వాలయమునకు దీక్షితుని పిలిపించి విషముకలిపిన తీర్థమును అర్చకులచే అతనికిప్పించెను. అదియు నిష్ప్రయోజనమయ్యెను.

* * * *

ఒకనాడు తంజావూరురాజా అప్పయ్యదీక్షితుని తాతాచార్యుని తన ఆస్థానమున కాహ్వానించెను. వారందరునుకలిసి షష్ఠదేవుని దేవాలయమునకు పోయిరి.

దేవాలయమందు షష్ఠవిగ్రహము,తర్జనిపై చుబుకమునుమోపి, ఏదో యాలోచనలో నున్నటుల నిలచియుండుటగాంచి, రాజా, "దాని భావమేమి" యని అర్చకుని యడిగెను. అందుకా యర్చకుడు "రాజా, ఈషష్ఠదేవుని యాలోచన కారణమును ఎవరైనను చెప్పినవెంటనే, వ్రేలు కదలునని పెద్దలు చెప్పివారు. ఇంతవరకెవరును చెప్పగలిగినవారు లేకపోయిరి." అనెను.

రాజా తాతాచార్యులను ఆకారణమడిగెను. తాతాచార్యు డిటులజెప్పెను.

"నేను విష్ణుపుత్రుని, బ్రహ్మతుల్యుడను, నేను గొప్పవాడను, బ్రహ్మపూజితుడను. కాని నేను ప్రమథాధిపుని పుత్రుడనైతినిగదా" యని షష్ఠుడు చింతించుచున్నాడు."

షష్ఠి విగ్రహము వేలు చుబుకమునుండి కదలలేదు. రాజు అప్పయ్యదీక్షితుని ముఖమువైపు చూచెను. దీక్షితుడిటుల జెప్పెను.

"గౌరిని నేను తల్లియనవచ్చును, తండ్రి భార్యలందరును తల్లులే గదా! కాని లక్ష్మీదేవిని నేమని పిలువవలెను? ఇట్లు విచారమగ్నుడై యున్న షష్ఠునికి నమస్కారము."

వెంటనే షష్ఠదేవుని వేలు చుబుకమునుండి జారెను!

షష్ఠదేవుడు మోహినీ రూపమున విష్ణువునకును శివునకును పుట్టినవాడని తెలిసియున్న ప్రభు, అప్పయ్యదీక్షితుని ప్రతిభ గోచరించగలదు. షష్ఠదేవునికి విష్ణువుతల్లియు, లక్ష్మీ తల్లిభార్యయుయగును. ఈ విచిత్రసంబంధము షష్ఠదేవుని విచారములో ముంచుటకుచాలును!

* * * *

అప్పయ్యదీక్షితుడు శివభక్తుడైనను, విష్ణుద్వేషిగాడు; శివవిష్ణువులకు అభేదము జూచువాడు.

ఆంధ్ర భాషా పరీక్షలు

జొన్నవల్లభుల పురుషోత్తము ఎం.ఏ.

శ్రీ ఆంధ్రమహాసభా కార్యదర్శి శ్రీసురవరం ప్రతాపరెడ్డి నరసింహముగారు మహాసభపక్షమున ఆంధ్ర భాషా పరీక్షలను త్వరలో ప్రారంభించుటకు గాను నొకప్రణాళికను తయారుచేయవలసినదని నన్ను గోరుచు నొకలేఖను వ్రాసి, త్వరలోనే యాంధ్రమహాసభ బెజవాడలో కూడ నున్నది కావున నందువిషయము పూర్తిగ చర్చింపబడుటకు పొంగిముగ నాప్రణాళికలను వెంటనే పత్రికలకు పంపవలసినదిగ కోరిరి. ఈ స్వల్పకాలములో నేను ప్రణాళికయని చెప్పతగినదానిని ప్రకటింపజాలనుగాని యీ విషయమై సంగ్రహముగ నాయభిప్రాయములను సూచనలను నిచ్చి తెల్పుచున్నాను.

ఆధునికయుగములో ఆంధ్రభాషా పాండిత్యవ్యాప్తి ప్రజా బాహుళ్యమునందు జరుగుచున్నటుల గన్పట్టుటలేదు. ఆంగ్ల విద్యాభ్యాసకులు వారి విద్యావిధానము ననుసరించి యేకొలది యాంధ్రగ్రంథములనో చదివియుందురు. కాని విద్యాభ్యాసకాలము ముగిసిన పిమ్మట వారి కాంధ్రసర్వస్వముతో సంబంధము సాధారణముగ నుండదు. ప్రాచీనపద్ధతి పండితులన్ననో, వారు సంస్కృతమునకే ప్రాధాన్యము నిచ్చి తెలుగు నుపేక్షించుచున్నారు. ఇక జనసామాన్యమాంధ్రభాషపట్ల కేవల ఔదాసీన్యముతోనేయున్నదని వేరుగచెప్ప నక్కరలేదు. ఏ కొలదిమందికో మాత్రమే యాంధ్రభాషాసాహిత్యము అభిమానవిషయములుగ నున్నవి. యావదాంధ్రదేశమున జనసామాన్యములో నాంధ్రభాషాసాహిత్య జ్ఞానము వ్యాపింపజూచిన సంస్థయేదియు నింతవరకును బయలుదేరలేదు. ఇతరరాష్ట్రములలో హిందీసాహిత్య సమ్మేళనమువంటిసంస్థలు కొన్ని యాయా దేశభాషాసాహిత్యములలో పరీక్షలనుసాగించుచు ప్రజాబాహుళ్యములో సారస్వత ప్రోత్సాహమును గలుగజేయుచున్నవి. మన దక్షిణభారతములో గూడ ద.భా. హిందీప్రచారకసభవారు హిందీ భాషవిషయమై యట్టిప్రోత్సాహ మిచ్చుచున్నారు. ఆసభవారు ఆంధ్రదేశములో హిందీ భాషా, సాహిత్యవ్యాప్తికై చేయుచున్నకృషిలో నూరవవంతైనను నీదేశపు మాతృభాషా తత్సాహిత్యవ్యాప్తికి మనము కృషిచేయుటలేదు, ఇదిమిక్కిలి యాశ్చర్యకరముకదా! ఇంతవరకు మన ముపేక్షించియున్నను, నిప్పుడైనను జనసామాన్యములో ఆంధ్రభాషాసాహిత్య పరీక్షలను నడపుటకు తగినయేర్పాట్లను చేయవలెను. ఇందులకు ఆంధ్రభాషా పండితులును, రాజకీయ నాయకులును, పత్రికాసంపాదకులును విశేషప్రచారము గావింపవలసియున్నది. పట్టణములలోను పల్లెలలోనుగూడ నీవిషయమై ప్రచారము జరుగవలెను. దీనికొరకు యుద్యమముగా కొంతకాలము సాగించుచో నాంధ్రభాషపైన ప్రజలకు గాఢమైన యాదరణ మేర్పడగలదు.

ఆంధ్ర రాష్ట్రము పండ్రెండు జిల్లాలలోను, నిజాం మైసూరాంధ్రజిల్లాలు పదింటిలోనుకూడ నీపరీక్షల నేర్పరుపవలెను. అటులనే ఖడ్గపూర్, కలకత్తా, కాశీ, బొంబాయి, నాగపూరు, రంగూను మున్నగు స్థలములలో గూడ పరీక్షా కేంద్రముల నుంచవచ్చును. ఆంధ్రరాష్ట్రములో మాత్రము ప్రారంభమున తాలూకాకొక కేంద్రము చొప్పున నేర్పరుపవచ్చును. ఈపరీక్షల పాఠ్యగ్రంథములను, పరీక్షలసంఖ్యను, బిరుద నామములను నిర్ణయించుటకు ముందుగ నొక పండితసంఘ మవసరము. ప్రారంభమున రెండుపరీక్షలను దృష్టియందుంచుకొనవచ్చును. ఈపరీక్షలు నాతి కఠిన సులభములై ప్రజల నాకర్షించునవిగను, వానినిజమగు సంస్థయొక్క గౌరవమును పెంపొందించునవిగనుండవలెను, శుద్ధసాహిత్య గ్రంథములే కాక సాహిత్య మూల్యము కల చారిత్రకాది గ్రంథములుగూడ పాఠ్యగ్రంథములలో చేరవలెను.. ఏవృత్తిలోనివారైనను, ఏవయస్సువారైనను, స్త్రీలైనను, పురుషులైనను, నీ పరీక్షలకు హాజరగుటకు వీలుండవలెను. గొప్పగొప్ప యుద్యోగములలోనున్న యాంగ్ల విద్యాధికులు గూడ నీపరీక్షలకు హాజరయి యుత్తీర్ణతనొందుట తమకు లాఘవాపాదావ్యముగాక గౌరవాపాదకమేయనిభావించి మాతృసరస్వతి నారాధించుట కిదియొకసాధనమని భావించుచో నచిరకాలములోనే జనసామాన్యములో నీ పరీక్షావిధానము విజయవంతము కాగలదు.

శ్రీయుత శ్రీరామనరసింహముగారుద్దేశించిన యీభాషాపరీక్షాపద్ధతి త్వరలోనే బెజవాడలో జరుగబోవు ఆంధ్రమహాసభలో తీర్మానరూపమును దాల్చునని నమ్ముచున్నాను. ఈపనినిర్వహించుట కాంధ్రమహాసభవారొకయుపసంఘమును నియమింతురని తలచుచున్నాను. ఈ పరీక్షోద్యమము ప్రారంభములో కొంతనిరుత్సాహముగ గన్పట్టినను క్రమక్రమముగ నిదియాంధ్రావనియంతయు ప్రాకి మహాఫలమును కూర్పగలదని నమ్ముచున్నాను

రాష్ట్రీయ వార్తలు

లింగయ్యగారి స్వాగతము

(ఒక విలేఖరి)

కొలనుపాక: అజూరు ౧౨

రాజద్రోహ నేరారోపితులై అరెస్టుచేయబడి విడుదల గావింపబడిన శ్రీ బెల్లపుకొండ లింగయ్యగారు ఈగ్రామమునకు విచ్చేసిన సందర్భమున గ్రామజనులు వారికి గొప్పస్వాగతము నొసగిరి. లింగయ్యగారికి స్వాగతమొసగుటకు గ్రామస్థులు ఆలేరువరకును వెడలి వారిని మోటారులో తీసికొనివచ్చి సోమేశ్వరాలయమునందు సత్కరించిరి.

దసరా ఊరేగింపు

దసరాపండుగనాడు సాయంత్రము ఓంపతాకముతో గ్రామజనులు ఊరేగింపు జరిపిరి. శమీపూజానంతరము శ్రీ బి. రాజిరెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డిగారలు దసరా ప్రాముఖ్యతనుగూర్చి యుపన్యసించిరి.

గ్రామశాంతిని కాపాడుటకై నల్లగొండ జిల్లా పోలీసుమదద్గారు సా॥ ప్రత్యేక పోలీసుదళముతో గ్రామమునకువచ్చిరి.

ఆర్యసమాజ స్థాపన

గ్రామప్రజల పట్టుదలవలన ఆర్యసమాజము స్థాపింపబడినది. ప్రధాని బి. రాజిరెడ్డి, ఉపప్రధాని అబట్ల లక్ష్మీనరసింహారెడ్డి, మంత్రి బెల్లపుకొండ లింగయ్య, ఉపమంత్రి పోతుహాఖాయణగారలు యెన్నుకొనబడిరి.

శుద్ధి సంఘటన

స్థానిక ఆర్యసమాజ మందిరమున దసరా పండుగనాడు ఇద్దరు నౌముస్లిములను, వల్లురు క్రైస్తవులను శుద్ధిచేయబడి హిందూమతమునందు పరివర్తన గావింపబడిరి.

ఆర్యసమాజ ప్రచారకుల ప్రబోధ ఫలితముగా హరిజనులు శాశ్వతముగా గోహత్యగావించమనియు, గోమాంసమును తినమనియు ప్రమాణముగావించిరి.

గ్రంథాలయ మహాజన సభ

(ఒక విలేఖరి)

పరిట్యాల అజూరు ౧౨

ఈనెల ౧౧వ తేదీనాడు స్థానిక గ్రంథాలయ మహాజనసభ సమావేశము జరిగినది. కార్యదర్శి గ్రంథాలయ నివేదికను చదివినపిమ్మట శ్రీ మాదిరాజు లక్ష్మీకాంతరావుగారు మహాభారత కాలక్షేపమును గావించిరి. వారమున కొకపర్యాయము గ్రంథాలయమునందు పురాణ కాలక్షేపము జరుపవలయుననియు, గ్రంథాలయవార్షికోత్సవము త్వరలో జరుపవలయుననియు తీర్మానింపబడెను.

అనావృష్టి, అతివృష్టి ఫలితములు

ప్రజలకు తిండికిలేక వ్యాధిగ్రస్తులగుచుండుట

(స్వకీయ విలేఖరి)

సిరిసిల్ల: అజూరు ౧౨

అనావృష్టివలన పైరులన్నియు ఎండి సుమారు నాలుగణాల పంట పండునని యూహించుకొనుచుండ ఈమధ్య పడిన వర్షముల వలన ఆపంటకును చాలనష్టము కలిగినది. మక్కజొన్నలకు మొలకలువచ్చినవి. పెసళ్లు బుడ్డిపోయినవి. మెట్ట అనావృష్టిచే తాలూకా అంతటను సగటున అరణాల పంట పండునని యూహింపబడుచున్నది. మాగాణి ఎండ వేడిమిచే చిట్టిపోయినది. బూడిదరోగము, జాజరోగము, గంపుడురోగము, పూస, తియుగుట వలన పైరులకు అధికముగా నష్టముకలిగినది. పంట సగటున అయిదణాలకుమించదు.

ప్రజలు గడ్డలుతిని బ్రతుకుచున్నారు. పంటల ఫలితములు నిరుత్సాహకరముగా నుండుటచే విచారగ్రస్తులైయున్నారు. సరియగు ఆహారము లేకుండుటచే వివిధవ్యాధులకు లోనగుచున్నారు. సంతృప్తికరమగు వైద్యసహాయము లభించుటలేదు.

పశువులకు రోగములుగలవు. జంతు వైద్యశాఖ పక్షమున సరియగు సహాయము లభించుటలేదు.

ఆరవ ఆంధ్రమహాసభా ప్రయత్నములు

స్థాయిసంఘ కార్యదర్శి పర్యటనము

(ఒక విలేఖరి)

నిజామాబాదు: అజూరు ౧౨

ఆరవ ఆంధ్రమహాసభ ఆహ్వానసంఘ కార్యదర్శులగు శ్రీ బి. కేశవరావుగారి ఆహ్వానము, ఆంధ్ర మహాసభాధ్యక్షుల ఆదేశము ననుసరించి మొన్న ౧గంటకు, స్థాయిసంఘ కార్యదర్శులగు శ్రీ మందుముల రామచంద్రరావుగారు విచ్చేసిరి.

సుమారు రెండుగంటలకు గంజ్ ఆవరణలో నున్న ధర్మశాలలో ఆహ్వానసంఘ పక్షమున నొక సమావేశము జరుపబడినది. అందు స్థాయిసంఘ కార్యదర్శిగారు స్థానిక కర్తవ్యములను ఆంధ్రోద్యమ తత్వమును ప్రబోధించుచు, త్వరలోనే సమావేశముకానున్న మహాసభను జయప్రదముగా నిర్వహించుటకు అధికసహాయము అవసరమని సూచించిరి.

సభయందుగల ప్రముఖులలో శ్రీ వకీల్ రెడ్డి రంగారెడ్డిగారు రు.౧౦౦లును, సౌకర్ శివయ్యబాలరాజాగార్లు రు.౩౫లును, సేటు రఘూమయగౌడ రు.౫౧లును, మదూరి కిష్టయ్యగారు రు.౫౧లు, పల్లాబియ్యమును, పైతకు వేంకన్న, ఉప్పలి గంటయ్యగారలు రు.౫౦లును, కిషన్ లాల్ హరిచరణ్ రు.౨౫లును మాణిక్యరెడ్డిగారు రు.౨౫లును, గంగారాంగారు రు ౧౫లును విరాళముల నొసగుదుమని వాగ్దానము గావించిరి. వర్తకప్రముఖు లీవిషయమునుగూర్చి ఆలోచించి ఆహ్వానసంఘమువారికి తెలిపెదమనిరి.

నిన్న ఉదయము శ్రీమందుముల రామచంద్రరావుగారు ఆహ్వానసంఘసభ్యులతో కొందరితో సహాముపర, నవీపేట, రెండపల్లి గ్రామములకు వెడలి గ్రామప్రముఖులతో సంప్రతించి మహాసభోద్దేశ్యములను వివరించి, సహాయము నర్థించిరి. ముపర గ్రామమునందు రేఖాయిగారు రు.౨౦౦లును, పటేలుపట్వారీలు రు ౧౦లును, కర్షకులు రు.౨౫లును యొసగగలమని వాగ్దానముగావించిరి.

ఎడపల్లి గ్రామమునుండి స్థాయిసంఘ సమావేశ కార్యదర్శులు, అనుచరులతో సహా బోధన్ కువెడలి శ్రీరాజా సోమశంకర రాజేంద్రగారితోను, శ్రీలక్ష్మణరావు ప్రభృతులతోను సంప్రతించిరి. శ్రీరాజాగారు అవసరసహాయమును గావించెదమని వాగ్దానముగావించిరి.

వీరు బోధన్ నుండి రాత్రి ౯-౩౦ గంటలకు బయలుదేరి రాత్రి౧౧కు ఇచటికివచ్చిరి. మధ్యమార్గమునందు మోటారు చెడిపోవుటచే వీరికి రాత్రి కొంతకష్టమైనది.

నేడు శ్రీమందుముల రామచంద్రరావుగారు నగరమునకు వెడలిరి.

ఉచితముగా సామగ్రి నీయనందున నిర్బంధము

బొల్లేపల్లి పోలీసుపటేలు చర్య

(ఒక విలేఖరి)

బొల్లేపల్లి అజూరు ౧౪

స్థానిక వైశ్యుడగు వంగపల్లి మల్లయ్యతమ్ముస్థానిక పోలీసుపటేలగు రావి భరతారెడ్డి అమీనుసాహెబు ఉచితముగా సామగ్రి పంపనందున యూహించి, అక్రమనిర్బంధమునందుంచి కొట్టెనని యొకదరఖాస్తు జిల్లారయితు శాఖాధ్యక్షునికి సమర్పించుకొనిరి. దరఖాస్తునందు ఈ గ్రామమునకు అప్పుడప్పుడు అమీనుసాహెబువచ్చి ఒకటిరెండురోజులుండెదరనియు, ఈరెండు సంవత్సరములలో అమీనుసాహెబుకొరకు బియ్యము,పప్పు, నేయి, సిగరెట్లు మొదలగు సామగ్రిని పంపుటకై రెండువందల చిట్టీలు వ్రాసిరనియు, వీని మూల్యము నొసగుటకై యెన్నిపర్యాయము లడిగినను ఇవ్వలేదనియు, అందుచే ఈసారి చిట్టీనిపంపగా సామగ్రినియ్య నేను నిరాకరించితినియు, ఈకారణమున పోలీసుపటేలు దూషించి అక్రమ నిర్బంధమునందుంచి కొట్టెననియు మల్లయ్య విన్నవించుకొనెను.

దరఖాస్తు ముగించుచు తాతను తనవస్తుసామగ్రులకైన మూల్యము నిప్పించవలసినదనియు అక్రమ నిర్బంధమునందుంచినందులకు విచారణ గావించి అవసరచర్య జరుపవలసినదనియు కోరెను.

ఖమ్మంలో మార్కెటు స్థాపన

రైతు, వర్తక ప్రతినిధులు యెన్నుకొనబడుట

(ఒక విలేఖరి)

ఖమ్మము: అజూరు ౧౮

నేడు ఉదయము ౧౧ గంటలకు జిల్లా అవ్వలుతాలూకాదారులగు మాలిక్ రహమతుల్లా షరీపుసాహెబ్ అధిపత్యమున ఖమ్మము మార్కెటు స్థాపనకై తాలూకాదారీలో వర్తకులు, రైతులు సమావేశమైరి.

మొదట వర్తకులు తమకు మార్కెటుస్థాపనవలన నష్టము చేకూరుననియు, వచ్చేసంవత్సరము ఈవిషయము ఆలోచింపవచ్చుననియు, తొర్రూరుపేట, మిర్యాలగూడెం, నల్లగొండనుండి పూర్వముతలె సరకువచ్చుటలేదనియు తాలూకాదారు సాహెబు విన్నవించుకొనగా వారు సకారణముగా మార్కెటు నష్టముకలుగజేయదని వివరపరచి వర్తకులకు సమాధానమొసగి వర్తకుల ప్రతినిధులను యెన్నుకొనవలసినదిగా వారి కాజ్ఞాపించిరి.

అందుపై వర్తకులందరును తమ నలుగురు ప్రతినిధులను యెన్నుకొని ఫలితమును తాలూకాదారు సాహెబు కెరిగించిరి.

రైతులకొరకు ప్రత్యేకింపబడిన అనుగురు ప్రతినిధుల యెన్నికయు జరిగినది. కాని ఎన్నుకొనబడిన ప్రతినిధులు రైతుల విశ్వాసమును పొందినవారుకాకుండుటచే రైతులలో సంచలనము చెలరేగియున్నది.

ఒక సూచన

హైదరాబాదు ఆంధ్రజన సంఘ కార్యనిర్వాహకులకు

సుమారు పదునైదు సంవత్సరములనాడు స్థాపింపబడి దినదినాభివృద్ధి గాంచుచున్న ఈ సంఘముయొక్క ఆదర్శముల విశాలదృష్టితో ఇంకను అభివృద్ధికి తెచ్చి ఆంధ్రులనందరిని సభ్యులనుగజేర్చి సంఘోద్దేశముల ఆంధ్రులందరియొక్క సమిష్టి అభిప్రాయముగా పరిగణింపజేయు నుద్దేశముగలిగినట్లు వినుటకు మిగిలిదృష్టిని, ఉదారాశయములను మిక్కిలి గొనియాడవలసియున్నది.

ఇందులకు ముఖ్యముగ ఈయుద్యమమునుపట్ల సానుభూతిగల ప్రతి ఆంధ్రసోదరుని సభ్యునిగజేర్చి సంఘమునకు బలముజేకూర్చుట విధియైయున్నది. అట్టిచో ప్రవేశరుసుమును రూపాయినుండి నాలుగణాలకు మాత్రమే తగ్గించి మూలనిధికిగాను ధనాధిపతులనుండి ప్రత్యేక చందాల వసూలు చేయుట ఉత్తమపద్ధతిగా నాకు గనిపించుచున్నది. ఈసూచనను మీరాలోచించి, సాధ్యమైనంతశీఘ్రకాలమున చందాతో ఎక్కువసభ్యులజేర్చునట్లుజేసినఈయుద్యమమున కెక్కుడుబలము చేకూరగలదని నావనమ్మకము.

రూపాయనుగూడ నిచ్చుకోలేనివారిని సభ్యులుగజేరు నవకాశమును తొలగించుటగూడ మనయుద్యమము జయప్రదముగ కొరవేరుటకు కొంతయాటంకముగ నుండు నేమో ఆలోచించవలసిన విషయమై యున్నది.

ఇట్లు
ఒక ఆంధ్రుడు.

గోలకొండపత్రిక

ఈశ్వరనామ సం౹౹ర ఆశ్వీయుజ బ౹౹ ౬

సోమవారము

కోర్టు ఆఫ్ వార్డ్సు నివేదిక

౧౩౪౪ ఫ.

౧౩౪౪ ఫ. కోర్టుఆఫ్‌వార్డ్సు శాఖ నివేదిక ౧౩౪౬ ఫ. ప్రారంభమున మా కార్యాలయము నలంకరించినది. ఇది వరలో ఆలస్యముగ వార్షికనివేదనలను ప్రకటించు చుండు అనేక ప్రభుత్వ శాఖలు ఈసంవత్సరము చాల సంస్కారముచూపి, ఒక్కఏడుమాత్రమే వెనుకబడి యున్నవి. కోర్టు ఆఫ్ వార్డ్సు శాఖకుకూడ ముందీ లోపము తొలగగలదని ఆశించుచున్నాము.

నివేదిక చదువుటకు నిమ్మళమైనదిగా తోచుచున్నది. ప్రకటించబడినచో, కోర్టుఆఫ్‌వార్డ్సుశాఖకు అంత సంపూర్ణముగ అనుకూలముకాని విషయములను ప్రకటించుటకు సంకోచము చూపబడలేదు. నివేదనవత్సరప్రారంభములో ఈశాఖ పరిశీలనమున్నోరు దరఖాస్తులు, సూచనలు ౧౮ పరిష్కారముగాకయుండెను. సంవత్సరాంతమునకు పరిష్కారము కానివాటిసంఖ్య ౨౪ కు హెచ్చెను. ఇదిచాల అసహ్యమైనది. అయితే శాఖాధికారియేదీనిని గుర్తించి విచారపడి, ముందిట్లుజరుగకుండుటకై చర్యగైకొనుచున్నారని నందుకు సంతోషమగు చున్నది. ఇట్లే ఆదాయవ్యయములక్రింద ముస్తఫాఅలిఖాన్, జహందర్ నవాజుజంగ్, వల్మాడి యస్టేటులలో ఆదాయముకంటె వ్యయము రూ ౨౨౫౦ లు హెచ్చుటకు కారణము కనుగొనుటకై లెక్కలు ఎరిశీలించబడుచున్నట్లు చెప్పబడినది.

నివేదన వత్సరములో విడుదలచేయబడిన అయిదు ఎస్టేట్లఆదాయము వృద్ధిచెందినందుకు కోర్టుఆఫ్‌వార్డ్సు వారు ప్రశంసార్హులు. ఈవృద్ధిజెందిన ఆదాయమును ఎస్టేటుల ప్రజల సౌఖ్యావసరములకై వినియోగించి ఆఎస్టేటుల యజమానులును తమధర్మమునెరవేర్చవలెను. వలసన, ఆవృద్ధిచెందిన ఆదాయము, తమ సొంతప్రయత్నములవలన లభించినదికాదు.

నివేదన సంవత్సరములో రైతులకు సాధారణముగా పంటభేదములను బట్టి ఇచ్చుమాఫీలేగాక, ఆర్థికదుస్థితికారణముచే ప్రత్యేకముగ నొసంగబడిన మాఫీలు కలిసి మొత్తము మీద రూ ౨౯౦౧౪లు త్రోసివేయబడెను, అనగా వసూలు చేయవలసి యుండు దానిలో నూటికి దాదాపు ౧౧ వంతు నమాఫీలక్రింద వదలుకొనబడినది. రూపాయలో రెండణాలవంతున ఇచ్చిన ప్రత్యేకమాఫీలు షిక్మిదార్లకును, ఆసామీలకును సమానముగ దొసగబడి యుండుట సంతోషకరమైనది. నివేదన సంవత్సరాంతమున పరిశీలనలో నున్న మొత్తము ౩౫౩ గ్రామములకు గాను ౪ గ్రామములలో సర్వేపనులు జరుగుచున్నవి. సర్వేప్రారంభించబడని గ్రామ మొకటికూడ లేనందుకు సంతోషించవలసియున్నది. మొత్తము౧౧౩ గ్రామములలో సర్వే, బందోబస్తు కూడ జరిగినది. యస్టేట్లలో ప్రవేశపెట్టబడిన క్రొత్త సంస్కరణములు రెండుగమనించదగినవే. అందొకటి చేయవలసినపనులను గుత్తేదారుల కప్పగించుటకు, అందరికంటె తక్కువ ఖర్చుతో పనిచేయుటకు వచ్చినదరఖాస్తులను ఆమోదించు పద్ధతి. రెండవది తహసీలు ఆఫీసుల అడిటును ప్రతిఆరు నెలలకొకసారి పరిశీలించుటకు డివిజనల్ ఆఫీసరుల కాజ్ఞయొసగుట.

నిర్మాణకార్యములక్రింద ౬ ప్రాత చెరువులు బాగుచేయించబడినవి. ఇంకను అనేక చెరువులను బాగుచేయించుటకు తలపెట్టినారు. బాగుచేయించినతర్వాత బెదరుకొనునట్లు పన్నులు హెచ్చించకుండుట ముఖ్యము, ఇపుడు మొత్తము ౪౬ మైళ్లరోడ్లున్నవి. దాదాపు ౮ గ్రామములకు ఒక్కమైలు లెక్కనైనది. లోకల్ఫండుక్రిందఆదాయవ్యయములను ప్రత్యేకముగ వ్రాయుటకేర్పాటుచేయుట ప్రశంసించదగిన విషయము. లోకల్ఫండు సెస్సుక్రింద వసూలుచేయబడిన మొత్తములో (అదియు ౧౯ యస్టేట్లలోనే) దాదాపు ౨౪ భాగముమిగిలించుకొనబడినది. ఖర్చుకుఅవసరము కనిపించలేదా!

ప్రజలవిద్యకు ఏర్పాట్లుగల యస్టేటులు ౧౪ మాత్రమే పేర్కొనబడినవి. తక్కిన సంస్థానముల మాట ఏమి! రూ ౧౬౯౨౨౫లఆదాయముగలఒకయస్టేటులో ౧ బడియుండ రూ ౫౦౪౪౭లఆదాయముగల ఇంకొక యస్టేటుకు ఒక్కబడికూడఅనవసర మాయెనా; ౧౪ యస్టేట్లకు మొత్తము ౪౧ యస్టేటు స్కూళ్లు, ౨౩సొసైటీస్కూళ్లు (అనగా హైదరాబాదుయద్యుకేషనల్ సొసైటిచే నిర్వహించ బడుచున్నవి)గలవు. మొదటివాటిలో మొత్తముగ౧౪౩౯ మందియు రెండవవాటిలో ౧౯౯౦ మందియు విద్యార్థులు చదువుచుండిరి. దీనిని మొత్తము గ్రామముల లెక్కతో పోల్చినచో, యస్టేటుల ప్రయత్నము వల్లను హైద్రాబాదు యద్యుకేషనల్‌సొసైటీల ప్రయత్నముల వల్లను దాదాపు౫ గ్రామముల కొక్క బడియేర్పడినట్లైనది.

దసరాసేవల కనుమతి దొరకకుండుట.

భువనగిరిలో దసరావండుగ చాలఉత్సాహముతో జరిగినది. అక్కడికి సమీపమున అనాజిపురమందు ఝండా ముందుగా దున్నపోతు బలి యొసగబడక సాత్వికపూజ జరిగియుండుటయు సంతోషము. కాని భువనగిరిలోనే శ్రీగార్లపాటి వీరయ్య యను వారు"దసరాపండుగ సమయమున సేవదీసి కొనుటకు ఆబాన్ ౧౬వ తేదినాడు దరఖాస్తు పంపుకొనగా అదియు సకాలమునకు రాలేదని నిరాకరింపబడెను". ఆబాన్ ౧౬ ఎక్కడ దసరా ఎక్కడ? అయితే ఈగార్లపాటి వీరయ్యగారు, ఇదివరకు గోకులాష్టమి సందర్భమునను, గణపతి నవరాత్రసందర్భమునను సేవదీసికొనుటకై పంపుకొనబడిన దరఖాస్తులకుగూడనిరాకరణసమాధానముపొంది ప్రసిద్ధికెక్కినారు వీరిసమాచారమిటులుండ" బాలభజన మండలిపక్షమున గణపతియూరేగింపునకై అనుమతికోరి నెలదినములు గడచినవి. ఇదివరకును అనుమతిఅనుగ్రహింపలేదు. దీపావళి లోగానైనను అనుమతి ప్రసాదింపవలసినదిగా మరలనొక దరఖాస్తుపంపుకొనిరి" అనువార్త ఇంకను చిత్రముగనున్నది. అధికారుల అనుమతి దొరకు అనుకూలముప్రకారము గణపతియూరేగింపునుదీపావళిలోను,గోకులాష్టమీ రేమిగింపు దసరాలోను, దసరాఊరేగింపును మరియొకప్పుడును జరుపుకొన వచ్చునని హిందూమతపండిత మహాశయులు క్రొత్తశాస్త్రమైనను ఏర్పాటుచేసిన, ఈ "దీపావళిలోగానైనను అనుమతి అనుగ్రహింప" వేడువారు సంతోషించగలరు.

బాలికల పాఠశాలలు యస్టేట్లలో ౨ నుండి ౫కు హెచ్చు,సొసైటీవి ౭ నుండి ౬కుతగ్గెను. విద్యార్థినుల సంఖ్య మొదటివాటిలో ౨౩౨ నుండి ౨౮౯ కి హెచ్చగా, రెండవవాటిలో ౧౦౦నుండి ౭౬ కు తగ్గెను. విద్యపై ఖర్చులో రూ ౭౦౪౩౫లుయస్టేటులవి, రూ౧౯.౩ లు లోకల్‌ఫండులవి. ఎట్లైనను పూర్వపు విద్యాసౌకర్యములు హెచ్చుట సంతోషకరము.

వైద్యముక్రింద మూడుసంస్థానముల లోసివిల్ ఆస్పత్రులుగలవు. వీటిఖర్చు, ఒకకళ్యాణిలోతప్ప, పూర్వముకంటె తగ్గినను, రోగులసంఖ్య పూర్వముకంటె సంతృప్తికరమైనహెచ్చుదల సూచించినది.అయితేమరితక్కినసంస్థానములలో వైద్యసౌకర్యముల మాటఏమి? కొన్ని సంస్థానములుయూనాని,ఆయుర్వేద వైద్యశాలలను, నిర్వహించు చున్నటులచెప్పబడినది. కొన్ని అనగా ఎన్ని?

మొత్తముమీద కోర్టుఆఫ్‌వార్డ్సు శాఖ తమ క్రిందికి వచ్చిన యస్టేటులను యస్టేటుల యజమానుల దృష్టితోనేగాక ప్రజల దృష్టితోగూడ బాగుపరచుటకు శ్రద్ధవహించుచునే యున్నారనుటకు నిదర్శనములు నివేదికలో కలవు.

బాట్లీవాలావిడుదల

నెల్లూరు ౨౨ అక్టోబరు

మద్రాసు హైకోర్టునుండి ౨౦౦౦ జమానతు బాట్లీవాలానుండి గైకొనుట కనుమతియొసగబడినందున నేడుదయము నబుజేలునుండి విడుదలచేయబడిరి. జయప్రకాశ నారాయణ గారితో వీరు తమ ఆభియోగమునందు కె.ఎఫ్ నారిమన్‌గారు వాదించుట కంగీకరించినటుల తెలిపిరి.

తేజుపూరు జేలులో నిరశనము

కలకత్తా: ౨౨ అక్టోబరు

ఇటీవల అండమాన్‌నుండి తేజపూరుజేలునకు దేఁడిన రాజకీయఖైదీలలో నిరశనవ్రతమవలంబించిన ముగ్గురిస్థితి దుర్భరమగుచున్నదనియు, ప్రభుత్వమువారు వీరివిషయమై ఆలోచనయందు మార్పేమియు జరుగలేదనియు పత్రికావిలేఖరి తెలుపుచున్నాడు.

వైస్రాయిగారి ఆగమనము

లాహోరు: ౨౨ అక్టోబరు

నేడుదయము పరాకాకోటనుండి రాజప్రతినిధులగు మార్షక్ప్‌లింలిత్గో ప్రభువుగారుయిచ్చటికి విజయముచేసిరి. ఉన్నత ప్రభుత్వోద్యోగులేగాక గవర్నరుగారు స్వాగత మొసగిరి.

గార్డ్ ఆఫ్ ఆనర్ వీక్షణానంతరము అనుక్రమముగ బండిలో వైస్రాయిగారు ముఖ్యనగరవీధులనుండి రాజప్రసాదమునకేగిరి. స్థానిక ముఖ్యసంస్థలు వైస్రాయి గారికి రాజప్రసాదమునందు స్వాగతపత్రము లర్పించిరి.

వైస్రాయిగారు వీనిన్నిటికి ప్రత్యుత్తరమొసగుచు తమ కృతజ్ఞత విశదపరచి "పంజాబు ప్రభుత్వమువారు మతకలహము లంతమొందించుటకై సలుపుచున్న ప్రయత్నములు సఫలవంతములగునని ఆశించుచున్నాన"ని విశదపరచిరి.

"సైనిక గ్రామములందు సంస్కారములకై యిండియన్ సోల్జరుబోర్డు వారార్థికసాయమంగీకరించిరి"ని రాష్ట్రీయ స్వాగతపత్రములకు జవాబొసగిరి.

వార్ధావిద్యామహాసభ

వార్ధాగంజు: ౨౨ అక్టోబరు

మహాత్ముని అధ్యక్షతక్రింద నేడీమహాసభ ప్రారంభమైనది. సర్దారు వల్లభాయి, రాజేంద్ర బాబు, బజాజా మొదలగు ప్రముఖులు సన్నిహితం కరించియుండిరి.

బజాజా గారు నాయకుల స్వాగత మొసర్చిరి. సంయుక్త రాష్ట్రములనుండి ప్యారేలాలు, మద్రాసునుండి డా. సుబ్బరాయన్, బొంబాయినుండి ఖేరు, బిహారునుండి డా. సయ్యదు మహమూదు, ఉస్మానియా విశ్వవిద్యాలయమునుండి అబ్దుల్‌హఖ్, ఢిల్లీనుండి డా. జాకరు హుసేన్ మొదలగువారు మహాసభయందు పాల్గొనియుండిరి.

చేతిపనులవలన వ్యయములు పూర్తియగు ప్రాథమిక విద్యాపద్ధతి మహాత్ముడు విశదపరచుచు ౨౦ నిమిషములవరకు చర్చించిరి. సభ్యులను తమ సంశయముల విశదీకరించుటకు, చర్చించుటకు కోరిరి.

ఈపద్ధతిని సర్వజనాంగీకార మొనర్చుటకు అబ్దుల్‌హఖ్, జాకిర్ హుసేన్ కొన్నిసూచనల ప్రతిపాదించిరి.

సరిహద్దుప్రాంతపు గందరగోళము

సిమ్లా: ౨౨ అక్టోబరు

ప్రభుత్వమువారి సైనికదళ మొకటి స్పైవాం ప్రాంతమునందుగలదు. వీరుకొందరి గృహములకూలగొట్టిరి, కేతునదినుండి ఖిలువరకొక రోడ్డేర్పరచబడినది. బహాతాని ప్రదేశమునందు సైనికదళములు తిరుగుచున్నవి. అజ్మాకుదళము అజ్మాకుతిరిగి చేరినది. బోయాకుదక్షిణమున విమాన మొకటి పడుటవలన విమానమునడుపువానిచేతికి గాయమేర్పడినది.

మద్యపాన నిరోధప్రశంస

సేలం: ౨౨ అక్టోబరు

"నేడు ప్రతివారిదృష్టి సేలంపై ప్రసరియున్నది. మాప్రభుత్వ మవలంబించిన మద్యపాన నిరోధపద్ధతిపై ప్రతికూలముగా, అనుకూలముగా వాక్కు, లేఖలరూపమున ప్రచారమొనర్చబడినది. కాని నేడీవిషయమునం దవలంబించిన ధైర్యము ప్రశంసార్హమనుట నిస్సందేహము. నామంత్రులందరు మీసహాకారముపై యీవిషయమునందు ఆధారపడియుండుదురనుట నిశ్చయము. నేనీవిషయ మతియుత్సాహములో తిలకించుచుందును"ని మద్రాసు గవర్నరుగారు సేలంజిల్లా వారొసగిన స్వాగతపత్రమునకు ప్రత్యుత్తరమొసంగుచు మద్యపాన నిరోధకము ప్రశంసించుచు నుడివిరి.

హైకోర్టులో రాజద్రోహ నేర విచారణ

న్యాయమూర్తుల తీర్పు

("గోలకొండ" ప్రతినిధి)

హైదరాబాదు: అజూరు ౨౦

నేడు హైకోర్టునందు న్యాయమూర్తులగు నవాబు డాక్టరు వాజరుయార్జంగు బహాదురు, రాజాబహాదురు విశ్వేశ్వరనాథుగారల సమక్షమున విఖ్యాత రాజద్రోహ నేర విచారణజరిగెను. నిందితులను జెల్లపుకొండ లింగయ్యగారును, వారి న్యాయవాదులగు శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారును న్యాయస్థానమునందుండిరి.

న్యాయమూర్తులు ఈ అభియోగమునందు తీర్పు నొసగుచు నిందితునిపై ఆరోపింపబడిన రాజద్రోహ నేరమును పోలీసువారుపసంహరించుకొనుటచే భువనగిరితాలూకా మున్సిఫు నిందితుని విడుదల చేసియున్నారు. కావున ఇంక ఈ విషయమునుగూర్చి విచారింపవలసిన హెచ్చకము పరిస్థితులు లేవని తెలిపిరి.

వార్ధా విద్యా మహాసభ

దేశమంతటను నిర్బంధోచిత విద్యా ప్రధానము ప్రవేశపెట్టుట కంగీకరించుట

వార్ధాగంజు అక్టోబరు ౨౩

నిన్న నేడు గాంధీ మహాత్ముని ఆధిపత్యమున సమావేశమైన వార్ధా విద్యా మహాసభయందు వివిధరాష్ట్రములకు జెందిన ప్రముఖులు అధిక సంఖ్యాకులుగా పాల్గొనిరి

విశేషచర్చ జరిగినపిదప దేశమంతటను ప్రాంతములలోను ఏడేండ్లవరకు ఉచితనిర్బంధ విద్యాప్రదానము నాచరణలోనికి తేవలయుననియు, మాతృభాషనే బోధనాభాషగా యేర్పరచవలయుననియు తీర్మానము లంగీకరింపబడెను.

మహాసభలో గాంధీమహాత్మునిచే ప్రతిపాదింపబడిన సూచనలు అంగీకరింపబడెను.

ప్రాథమిక విద్యా ప్రణాళికను సిద్ధపరచుటకై దిగువసభ్యులుగల సంఘ మేర్పరుపబడినది:-

డాక్టరు జాకరుహుసేన్, ఖ్వాజా గులాం సైఫొద్దీన్, వన్మాభా కాకా, శ్రీకృష్ణదాసు జాజూజీ, జె. సి. కుమారప్ప, శ్రీమతి ఆశాదేవి కిశోరీలాల్, భాయి షరావాలా, ప్రొఫెసరు కె టి.షా.

ఈసంఘసభ్యులు తమనివేదికను గాంధీగారి కర్పించుకొనెదరు.

మహాసభయందు పాల్గొని వారిలో బి జి. ఖేరు, డాక్టరు పి. సుబ్బరాయన్, ప్యారేలాల్ శర్మ, శుక్ల, విశ్వనాథదాసు, డాక్టరు సయ్యదు మహమూదు, డాక్టరు జాకరుహుసేన్ ప్రభృతులు గలరు.

కామ్రేడు శంకర్ గారి మైసూరు పర్యటనము

హుబ్లి ౨౩ అక్టోబరు.

కర్నాటకసోషలిస్టు పార్టికార్యదర్శి,యగు కామ్రేడు శంకర్ రావు కోటిపరిస్థితుల వీక్షించుటకు మైసూరువెళ్లెదరు. బ్రిటిషు ప్రాంతమునుండి స్వచ్ఛంద సేవకుల నాహ్వానించి సంస్థానమునందు ప్రారంభింపబడిన స్వాతంత్ర్యోద్యమమునకు సాయమొనర్చ నిశ్చయించినటుల తెలియుచున్నది.

శాసనోల్లంఘనము

జరూసలం ౨౩ అక్టోబరు.

ప్యాలస్టయినునందు శాసనోల్లంఘనము జరుగుచున్నది. నగరములందు హంతకులు సమయము నిరీక్షించుచున్నారు. పర్వత ప్రాంతములందు సశస్త్ర ప్రజలు తిరుగుచున్నారు. అంజడియున్నను క్రమముగా శాంతికలుగు సూచనలు గోచరించుచున్నవి. జరూసలంనందొక అరబువానిపై తుపాకి ప్రేల్చుటవలన అతనికి తీవ్రమైన గాయములుకలిగినవి. హంతకుడు వాలికి బుద్ధిచెప్పెను.

యూదు విద్యా శాఖాధ్యక్షుని మరణము

వేయి పౌండ్ల యినాం

జరూసలం ౨౩ అక్టోబరు.

యూదు విద్యాశాఖాధ్యక్షులగు బయినాం పాలన్ అక్టోబరులో ద్రోహుల గుండ్లకు గురియైరి. అప్పుడేర్పడిన గాయములవలన నేడు రాత్రి మరణించిరి. హంతకుని చూపి తెలుపువారికి వేయిపౌండ్ల యినాం నొసగబడునని అధికారులు ప్రకటించిరి. రెండురోజుల నుండే కథారగా బాంబులవర్షము కురిపింపబడుచున్నను ప్రాణనష్టము మాత్రము కలుగలేదు.

స్వదేశాగమనము

ఇండూరు ౨౩ అక్టోబరు

నిన్న జెనివానుండి మహారాజా బహదురు పరివారసమేతముగా బయలుదేరి ౨౪వతేదీ కొలంబోచేరెదరు. మద్రాసు ద్వారా ప్రభువుగారు యిండూరునకు ౭వ నవంబరున కరుదెంచెదరు.

మహాత్ముడు పౌరస్వాతంత్ర్యము నిర్వచించుట

మంత్రులకర్తవ్యము

"పౌర స్వాతంత్ర్యము దోషపూరిత స్వాతంత్ర్యముగాజాలదు. నేడు కాంగ్రెసు మంత్రివర్గమువారు పాలించుచున్న యేడు రాష్ట్రములలో ప్రతివారు తమ యిష్టానుసారము ప్రవర్తించుటకు పూర్తిగా వీలుగలదని కొందరు భావించుచున్నారు. నాకు తెలిసియున్నంతవరకు కాంగ్రెసు యిట్టి కార్యములు సలుపుట కంగీకరించదు"ని మహాత్ముడు నేటి హరిజన పత్రికలో వ్రాసినారు.

కాంగ్రెసు కార్యకారిణీ సభవారి లా అండ్ ఆర్డర్ వ్యాఖ్యానమును కాంగ్రెసు మంత్రివర్గము వారనుకరించవలయుననియు, పౌర స్వాతంత్ర్యమను మిషపై అక్రమములు ప్రచారమొనర్చువారిని శిక్షించుట మంత్రుల కర్తవ్యమని విశదీకరించిరి.

"పరివర్తనమునందు హింస నష్టపరికరము. దాని అసంఖ్యాకములగు మహిమలింకను పూర్తిగా కనుగొనబడలేదు. మంత్రి వర్గమువారు దాని మహిమలు కనుగొనుటకు ప్రయత్నించుటకు కృషిసలుపు టత్యవసరము"ని మహాత్ముడావ్యాసమును పూర్తిచేసెను.

జపానువారి పరాభవము

షాంఘాయి ౨౩ అక్టోబరు.

౪౦ గంటల ఘోరయుద్ధానంతరము జపానువారి అధీనమున చేరిన ధియాంగ్‌చీనావారికి హస్తగతమైనది దీనివలన జపానువారి కపారనష్టము వాటిల్లినటులను, వాజియాంగు పై పు వెళ్లు మరొక మార్గము కనుగొనెదరని చీనా సైనికాధి కారులు తెలుపుచున్నారు.

స్పేన్‌లో ౧౦లక్షలఅంవేల యిటలీ సైనికులు

పేరిస్ ౨౩ అక్టోబరు.

అనార్కియా ప్రభుత్వపు పార్టీగలసభ్యులు గిబ్రాల్టరు దూరము సురక్షితముగా చేరిరి. స్పేన్ నందు ప్రస్తుతము విద్రోహుల సహాయార్థము ౧౦లక్ష యిటలీ సైనికుల తమ అధికారుల యుక్తముగా పోరు సలుపుచున్నారు. ఈ పార్టీవారు త్వరలో మేడ్రిడు, వాలెన్సియా కెళ్లునటుల తెలియుచున్నది.

౬౦౦౦౦ ప్రభుత్వసైనికు లాధీనమగుట

హెండై అక్టోబరు ౨౩

జనరల్ ఫ్రాంకోసైన్యము గిజాకు నేడైదు గంటలకు చేరెను.

సుమారు ౬౦ వేల ప్రభుత్వ సైనికులు అధీనమగుటచే వీరిని నిర్బంధించి నటుల తెలియు చున్నది.

కడపటి వార్తలు

నిందితుల నుండి జమానతు

(ప్రత్యేక విలేఖరి)

భువనగిరి:అజూరు ౨౦

కొలనుపాక సోమేశ్వరాలయమునందు హరిజనులను ప్రవేశపెట్టిరని శిక్షాస్మృతికి ౨౯౬దఫా నేరమారోపింపబడిన ౧౨ గురు నిందితులలో శ్రీ. బి.రాజరెడ్డి, కాపుల మరము నాగయ్య, తన్నె పెంటయ్యగారల నుండి జమానతు పోలీసువారు తీసికొనినట్లు వార్త వచ్చినది. త్వరలోనే మిగత నిందితుల నుండిగూడా న్యాయస్థానమునందు హాజరగుటకు జమానతులు గైకొనబడునని తెలియుచున్నది.

నాయకుల నిషేధాజ్ఞ

బెంగుళూరు అక్టోబరు 24

బెంగుళూరు నందలి కాంగ్రెసు నాయకులందరికిని కాంగ్రెసు పతాకోత్సవము జరుపగూడదని, మైసూరు పోలీసు నిబంధనల ౩౯ సెక్షనను నరించి ఆజ్ఞయొసగబడెను.

బొంబాయి నాయకులను వారిపెం— ప్రస్తుతము ఇచట నున్నారు—గారికిని యిట్టి ఆజ్ఞయే యొసగ బడినది.

త్రిమూర్తి సమ్మేళన ఫలితము

ఇటీవల లక్నోలో ఆలిండియా ముస్లిం లీగు యొక్క ౨౫ వ సమావేశపు అధ్యక్ష పీఠమునుండి జిన్నా గారు హిందూవిద్వేష పటమును ప్రయోగించ, అటు కరాచీలో సింధు హిందూ మహాసభాధ్యక్ష పీఠము నుండి భాయి పరమానందు గారు మహమ్మదీయ ద్వేష పటమును ప్రయోగించిరి. రెండుమహాసభలును ఒకటే రోజు; ఒకటేవేళ, ప్రారంభమయ్యెను. ఇద్దరి ఉపన్యాసములును సమానలక్షణములుగ నుండుటజూచినపుడు, ఏవరికిగాని ఇద్దరును ముందుగా ఒక్కచోట చేరి కలిసిమెలసికొని అన్యోన్యోపన్యాసములను తయారు చేసి యుందురా యనుపించును.

జిన్నా గారికిని, భాయి పరమానందుగారికిని "జాతీయత" ఇష్టము కాకపోలేదు. కాని అజాతీయత నేవిధముగ సాధించవలెనో వాదించి వాదించి, తుదకు ఇరువురును కూడ "అయోమయము"లో పడిపోయినారు. ముసల్మానులు తాము ప్రత్యేకజాతిగ నుండవలెనని యనుచుండ, భారతదేశమున కంతటికిని ఏక జాతీయత ఎట్లుసాధ్యమని భాయి పరమానందుగారు నిరుత్తరులైనారు. "కొంతయైనను ప్రామాణికముగ మాట్లాడు హిందువుని కెవనికి గాని ముసల్మానులతో సమాధానము కుదుర్చుకొనుట కిష్టము గాని, శ్రద్ధగాని లేనప్పుడు హిందువులతో సమాధానము కుదురుట అసాధ్యమని జిన్నా గారు తేల్చుకొనినారు. ఈప్రామాణిక లెవరో చూపవలెను హిందువులపక్షమున భాయి పరమానందుగారు జిన్నా గారికిని, ముసల్మానుల పక్షమున జిన్నా గారు భాయి పరమానందుగారికిని ప్రామాణికులని ఊహించవలసియున్నది. వీరిద్దరికి సమాధానము కుదరబోవుటలేదు కాబట్టి నిఖిల భారతదేశ జాతీయైక్యత గాడాంధకార బంధురమనిదే వారిద్దరి తీర్మానము. ఇకకర్తవ్యమేమి? ముసల్మానులు తమమట్టుకు తాము కట్టుక ఏర్పరచుకొనుచు, ఒకరినొకరు చూచి గుఱ్ఱుమంటుండవలసినదే! అయ్యో! దేవుడా!

జిన్నా గారును, పరమానందు గారును కూడ సమానముగా కాంగ్రెసు విధానమును నిందించినారు. ఇరువురికిని సంపూర్ణముగ ప్రభుత్వాధికారములేని కాంగ్రెసు కాన్స్టిట్యుయెంటు అసెంబ్లీ (ప్రజాప్రతినిధిమండలి) నేర్పరచుట వెఱ్ఱితనముగనున్నది, హిందూ ముస్లిం సమస్యను పెద్దచేయుచున్నది. స్వార్థపరులనియు, దేశములో హిందువులలోను ముసల్మానులలోను కూడ జనసామాన్యమునకు పెద్ద వివాదము లేవియులేవనియు, వారలకు ముఖ్యమైనది దారిద్ర్యనివారణ సమస్యయేయనియు జవాహర్లాలు గారు చెప్పినమాట ఇద్దరికిని కంటకముగ నున్నది. ఇరువురునుకూడ తమ మతస్థులను హెచ్చరించినారు.

* * * *

తర్కము

భాయిపరమానందు గారి ఉపన్యాసములో కొన్ని తర్కవిచిత్రములు మన సహానతర్కపండితులకు సమర్పించుకొనదగినవి. దేశములో మంచి జాతీయైక్యత ఏర్పడి అందరు సుఖముగ నున్నచేగాని దారిద్ర్యనిర్మూలన సమస్యలవంటి వాటిని తేలికగా పరిష్కరించలేమని పరమానందుగారనినారు. ఆ దారిద్ర్యనిర్మూలన ప్రయత్నము చేయుటద్వారా జాతీయైక్యత సాధించవచ్చునని జవహర్లాలుగారు తలచుచున్నారు. మెత్తమీద పిచ్చికుదిరితేగాని పెండ్లికుదరదు. పెండ్లికుదురుతేగాని పిచ్చికుదరదు అన్నట్లుండును. వీరిద్దరివాదములు కలుపుట. అయితే భాయిపరమానందు గారు అజాతీయైక్యత ఎట్లు సాధించవలెనను ప్రశ్నకు మార్గమేమియు చూపక "ఎవరికివారే యమునాతీరే" అని నిర్విణ్ణులైనారు. జవహర్లాలుగారేమయము; కాంగ్రెసు దారిద్ర్యనిర్మూలన విషయమై శ్రద్ధవహించుచు ముసల్మానులలో సాంఘిక ద్వేష ప్రేరితుగాక జనసామాన్యమునకు సంతృప్తి కలిగించుటకు యత్నించుచో ముసల్మాను జనసామాన్యము తప్పక కాంగ్రెసుపక్షమున చేరగలదని ఒక మార్గమేమి, అదేమంచిమార్గ మనవలసియున్నది.

ఇంకొకచిత్రము. బ్రిటిషు ప్రభుత్వమువారేర్పరచిన కమ్యూనల్ అవార్డు (అనగా శాసనసభలలో ఏమతముల కెన్నెన్ని ప్రత్యేకస్థానములు అను విషయమున చేసిన నిర్ణయము) పోవలెనని పరమానందుగారి యత్నము, అందుకు హిందూ మహమ్మదీయులు కలిసి అంగీకరించుటవల్ల దానినితొలగించవచ్చునని కాంగ్రెసువారనుచున్నారు. మహమ్మదీయులు అఆవార్డుకు ఇష్టపడుచు ఒప్పుకొనియుండ, అదితొలగదని పరమానందు గారినిర్ణయము,అమాత్రమునకు పరమానందుగారి హిందూమహాసభ ఉన్నను లేకున్నను ఒకటేకదా!

* * * *

ఇండియా రాజకీయముగ కూడ ఖండమైనది

ఇదంతయు ఎట్లున్నను,ఇంతవరకు భూగోళశాస్త్రమునకు సంబంధించినంతవరకు భారతదేశము ఒకఖండమనుచుండినారు. నానాకాల వృక్షములు, మృగములు, మతములు, భాషలు. శీతోష్ణపరిస్థితులుగలది కాబట్టి భారత దేశము, ఒక్కదేశముగాక, అనేక దేశముల సముదాయముగుఖండ మనదగియున్నదని భూగోళపండితులనుచుందురు, కాని భారత దేశ మంతయు ఒక్కరాజ్యమనే భావము మాత్రము ఉండెను; ఇపుడు వానికికూడ భంగము కలిగించుచున్నది. జిన్నా గారి మాట విన్నచో ముసల్మానులకు ఇతరులపరిపాలనగిట్టదు,పరమానందు గారిమాట విన్నచో హిందువులకుఇతరులపరిపాలన గిట్టదు. కాబట్టి హిందువుల కొకరాజ్యము. ముసల్మానులకు ఇంకొకరాజ్యము. వీరిద్దరికి వేర్వేరు రాజ్యములున్నప్పుడు తక్కినవారుమాత్రము ప్రత్యేక రాజ్యములు కోరకుందురా?

ఇపుడు భారతదేశములో రాజకీయరంగంలో జరుగుచున్న ప్రయత్నములుకూడ మధ్యయుగాంతమున నవయుగ ప్రారంభమున యూరోపా ఖండమందు రాజకీయరంగములో జరుగుచుండిన వ్యవహారముల వైఖరి వహించియున్నవి.

మధ్యయుగములో సగము మువ్వారికవరకు యూరపు ఖండమంతయు రోమక సామ్రాజ్య చక్రవర్తులక్రిందను, తర్వాత కాన్స్టాంటినోపిల్ చక్రవర్తులక్రిందను, పోపు(మతగురువు) మతాధిపత్యముక్రిందనువీకజాతిపైనెలకొనియుండుపేక రాజ్యముగనుండెను తర్వాత వివిధజాతులవారలుస్వాతంత్ర్యమునకై ప్రయత్నించసాగిరి, సామ్రాజ్య సింహాసనముల నధిష్ఠించిన జాతులు మారుచున్నకొలది సామ్రాజ్యముపై మతగురువు అధికారము లేకుండజేయుటకు పోరాటములు హెచ్చెను; తుదకుపోపే బలహీనుడాయెను. పోపు బలహీనతతోపాటు వివిధజాతుల స్వాతంత్ర్యాభిలాష హెచ్చుటచే యూరపు ఖండమంతయు ఒక్కరాజ్యముగ నుండుటపోయి, ప్రత్యేక రాజ్యములు ఏర్పడసాగెను. కాని సామ్రాజ్యకాంక్ష వశించినందున మరల కొందరు రాజులు సామ్రాజ్య స్థాపనకై కుట్రలు పన్నుచు కొన్నిరాజ్యములతో మైత్రి చేసికొనుచుండుటయు, తదితరరాజ్యములు వీటిబలము హెచ్చిన తమకు మోసముకల్గునను, భయముతో తాముకు ఒకకట్టుగ చేయుటయు, ఇట్లు ద్విమూర్తుల కట్టులనియు, త్రిమూర్తులకట్టు లనియు సందర్భ పరిస్థితులను బట్టి ఏర్పడుచుండుటయు నవయుగ ప్రారంభమున యూరోపాఖండ చరిత్ర ముఖ్యలక్షణమై యుండెను. అదేరకముగ ఇపుడు భారత దేశములో జరుగుచున్నట్లున్నది.

ముస్లింలీగు పెద్దలవంటి ముసల్మానులు ఎక్కడ హిందువులరాజ్య మేర్పడునో ఏమో అను భయముతోను, తమకు ప్రత్యేక రాజ్యము కావలెనను ఆశయముతోను నాలుగురాష్ట్రముల వారును తలలుజోడించుచున్నారు. ఈ విధముగా పంజాబులో మంత్రివర్గములోనున్న ముసల్మానులను, బెంగాలులో మంత్రివర్గములోని ముసల్మానులను ముస్లింలీగు జెండా క్రిందికి తెచ్చు ప్రయత్నముతో ఆ రెండురాష్ట్రముల ప్రధానమంత్రులగు సికందర్ హయత్ ఖాన్ గారును, ఫజ్లుల్ హక్ గారును జిన్నాతో తలలు జోడించి ఒడంబడిక చేసికొనినారు. లేనిచో సికందర్ హయత్ ఖాను ఇపుడు చేరియున్న యూనియనిస్టు పక్షమును, ఫజ్లులుహక్ గారు ఇపుడు చేరియున్న ప్రజాపక్షమును వారలనుండి కుచాలకపోవలెను? ఇపుడీ యూనియనిస్టు, ప్రజాపక్షములలో మహమ్మదీయేతరులును గలరు. ఆ ఇతరులకిపుడు అనుమానము కలిగినది. అప్పుడే పంజాబు శాసన సభలోని సిక్కులు "ఈ త్రిమూర్తివర్గమునకు మరల తలయెత్తకుండునంతటి దెబ్బగొట్టుటకు" కాంగ్రెసుతో చేయుటకు ఆలోచించుచున్నారు. ముసల్మానులలో కాంగ్రెసులో చేరవలెనని తమవారలకు బోధించుచుండిన వజీర్ హసన్, యాకూబుహసన్ (మద్రాసుప్రభుత్వ నిర్మాణశాఖమంత్రి) అను ఇరువురిని ముస్లింలీగు మహాసభవారు ఆ లీగులో సభ్యత్వములేకుండ తొలగించిరి. దీనిచే, వారిద్దరును అగ్రహముతో ముసల్మానులందరును కాంగ్రెసులో చేరవలెనని ప్రబోధించు వైఖరి పొందుటయుటుండ, పంజాబు యూనియనిస్టు పక్ష సభ్యులగు మహమ్మదీయేతరులకును, బెంగాలు మంత్రివర్గములో ప్రజాపక్షమునకు చెందిన మహమ్మదీయేతరులకును, అనుమానములు బలము అగుపట్టున్నవి. ఏమన ఇపుడు బెంగాలు మంత్రివర్గములోని ముసల్మానులైననేమి, పంజాబు మంత్రివర్గములోని ముసల్మానులైననేమి ముస్లింలీగు టిక్కెట్టుపై ఎన్నుకొనబడి మంత్రులైనవారలు కారు. బెంగాలు వారలు ప్రజాపక్షపు టిక్కెట్టుమీదను, పంజాబువారు యూనియనిస్టు టిక్కెట్టుమీదను గెలిచి మంత్రులైనవారు. ప్రజాపక్షము,యూనియనిస్టుపక్షములు సాంఘికవిభేద సూత్రములపై నిలచినవికావు; ముస్లిం లీగు సాంఘిక విభేద ప్రధానమైనది. కనుక హక్కు, సికందర్ గారలు తమఅనుచర మహమ్మదీయులతోగూడ ముస్లింలీగులోచేరుట పంజాబు బెంగాలు మంత్రివర్గములలోను, శాసనసభలలోను మహమ్మదీయేతరులకు అగ్రహముకలిగించక తప్పదు.

భవిష్యత్తు

ఇట్లు ప్రస్తుతపరిస్థితుల ఫలితమునుచూడగా, పంజాబు, బెంగాలు శాసన సభలలో మహమ్మదీయేతరులు కాంగ్రెసు పక్షములో చేరుటకు ఆకర్షణకలిగించు వాతావరణము నెమ్మదిగా ఏర్పడుచున్నట్లు తోచుచున్నది. కాని మహమ్మదీయేతరులుమాత్రము కాంగ్రెసులో చేరిన ప్రయోజనముండదు. ఏలనన, బెంగాలులో ఒక మహమ్మదీయేతరులు మాత్రమే కాంగ్రెసులో చేరినను, కాంగ్రెసుబలము ఎంత ఎక్కువైనను ఇపుడున్న స్థితిలో ౨౫౦ మంది సభ్యులుగల అసెంబ్లీలో గెలువలేము. అందుచే మహమ్మదీయులుకూడ కొందరు చేరవలసి యుండును. ఇట్లే పంజాబులో ౧౭౫మంది సభ్యులుగల అసెంబ్లీలో మహమ్మదీయేతరులు కాంగ్రెసులో చేరినను కాంగ్రెసుస్థానములు ౭౦ కంటె హెచ్చు అగుటుండదు, కనుక అక్కడను మహమ్మదీయులు కొందరు కాంగ్రెసుకు వచ్చినచే అనుకూలమగును. కాని మహమ్మదీయులలో ఎంతమంది కాంగ్రెసులో చేరగలరో ఇపుడు సరిగా చెప్పలేము. వాతావరణములో కొద్దిగా చలనము కనిపించుచున్నది; ఇటీవల షియాలు కొందరు సభచేసి కాంగ్రెసులోచేర నిశ్చయించుటను, అహ్రార్లు కొందరు కాంగ్రెసులో చేర దలచియుండుటనుచూడ నెమ్మదిగా మహమ్మదీయ జనసామాన్య తత్వములో కాంగ్రెసు దృక్పథ మావరించగలదను ఆశ కవకాశమున్నది. కాని అది అంతతొందరగా జరుగునదికాదు. అయితే ఒకటి మాత్రము గమనించదగినది, మహమ్మదీయేతరులు కాంగ్రెసులో చేరి కాంగ్రెసుబలమును హెచ్చించుటవల్ల శాసన సభలలో సంపూర్ణముగ ముస్లిం లీగు సభ్యులగు హక్, సికిందర్ అనుచరులతో నిండిన మంత్రివర్గములకు ఇప్పటికంటె ఎక్కువబలముగల ప్రతికూలపక్షము లేర్పడినట్లగును. ఈ యంశము క్రమక్రమముగ ఇంకను కాంగ్రెసు బలమును హెచ్చించుటకు ఎంతో ఉపకరించగలదు.

హైదరాబాద భావి అభ్యుదయము

ప్రభుత్వ సభాధ్యక్షుల హితవచనము

"మ.ఘ.వ.ప్రభువుగారారంభము నుండియు రాజ్యసేవకులుగా నిర్ణయించుకొనిరి. వారి కోరికల నిర్వహించి, ఆజ్ఞలనెరవేర్చి, న్యాయసూత్రముల, పరిపాలనా తంత్రముల అన్వయింపజేయు మనము వారి ప్రజాసేవకులము; ప్రజల సత్వముల అభిమతముల సంరక్షించుటకే గలమని" హైదరాబాద సివిల్ సర్వీస్ అసోసియేషన్ వారు ౨౨ అక్టోబరు తేదిన ప్రభుత్వ సభాధ్యక్షులగు నవాబు సర్ అక్బర్ హైదర్ నవాబు జంగు బహద్దురుగారి గౌరవార్థ మేర్పరచిన విందు నందు సర్ అక్బర్ గారు ప్రత్యుత్తర మొసగిరి.

ప్రభుత్వ సభాధ్యక్ష పదవిపై నియమింపబడి నందులకు అసోసియేషన్ అధ్యక్షులువారిని స్వాగత మొసగుచు "మన దేశాభ్యుదయమందున్న మనము మనశక్తికొలది ప్రజల, రాజ్యసేవ సలుపుటయే మన ముఖ్యోద్దేశ్యము. రైతులు ఉత్పత్తిదారులు రాజ్యాభివృద్ధికి సలిపిన అమూల్యసేవలు,మనకు అపరిచితములుగావు;మననియామకములు ప్రభువుగారి మనోభీష్టములనిమనము గ్రహించుచు ప్రజల అభిమతముల సంరక్షణములే రాజ్యాభిమతములనుట నిశ్చయమని" విశదపరచిరి.

మనవంటి సంస్థలకు హైదరాబాద ఫెడరేషన్ అంగీకరించునది ముఖ్య విషయమనుదానితోమీరు లేక భవించెదరని నావిశ్వాసము, ప్రజలకిది అత్యవసర సమస్య యగుటంతేని దీని విషయమై వ్యామోహాత గలదు. మనరాజ్య వ్యక్తిత్వము, లాభము, అభివృద్ధి సంరక్షణ భావము నందు మేమిదివరకే రెండుసంవత్సరముల పూర్వము విశదపరచి యుండుటచే గాజ మన రాజ్య వ్యక్తిత్వము, అభివృద్ధి సురక్షితముగా నుండ గలందులకు ప్రయత్నింపబడునని సెలవిచ్చితిరి. ఇక మనరాజ్యము భావికాలమునందు శాంతి కంతముగా నుండునని సంపూర్ణ విశ్వాసము గలదు.

హైదరాబాదు చరిత్ర లిఖింపబడుచున్న కాలములో విద్యాపారంగతులు, అర్థశాస్త్రనిపుణులు, వాస్తవిక రాజకీయ ధురీణులగు మీవంటివారు ప్రభుత్వ రథమునకు సారథ్యము వహించినందులకు మేము మాదేశము అదృష్టవంతులమనియే మానిశ్చయము.

విందుఅతిథులగు సర్ అక్బర్ గారు "ఈ పదవి యలంకరించిన కొలదికాలమునకే తమ కష్టనిష్ఠురముల నివేదించుట కరుదెంచిన ప్రజలతో (హిందూప్రజల స్థాయిసంఘ రాయబారము) అవసరవిషయములను పరిశీలించి మార్చుటకు, ఉద్యోగనియమముల సరిచూచుటకు, ముఖ్యముగా రిక్రూటింగు విషయమునందు, ప్రభుత్వమువారి కృషియందున్నవనివిశదపరచితిని. నియమబద్ధ విషయములందు సహితము కాలానుక్రమము మార్పుకలుగుననియుయీవ్యవధియందు రాజ్యాభివృద్ధిమార్గములు గమనింపబడునని మీకు తెలియనివిగావు.

"రిక్రూటుమెంటు సమస్య" (అవసరానుకూలముగా ఉద్యోగ ములందభ్యర్థుల చేర్చుట) మత,జాతి సంఘములననుసరించి జరుగదనియు ఎంతత్వరలో యీవిషయము వీని రహితముగా పరిష్కరింపబడిన అంతయే ప్రజల కుత్తమమనునది గ్రహించుట ముఖ్యము"ని సెలవిచ్చిరి.

వ్యక్తిగత స్వాతంత్ర్యనాశన కారణము

హరిజనుల ఆర్థికదుస్థితి

వైద్యవర వేంకటరామన్న అవధాని, (వైతాళికసమితి)

మానవజీవితములో ఆర్థిక సమస్యలవన్న ప్రాముఖ్యతే మఱొక విషయమునకులేదు. సౌఖ్యజీవనమునకు గౌరవముగడించుటకు విజ్ఞానార్జనమునకు—కౌదు—సంఘము యొక్క ప్రభుత్వము యొక్క సుస్థిరత్వమునకు, నిర్వహణమునకు ఆర్థిక సాహాయ్య మత్యవసరము. అర్థశాస్త్రాధ్యయనము నాచరణయందుంచ గలిగినజాతియే నిత్యైశ్వర్య మందగలుగును. ప్రపంచములో జరిగిన రాజకీయ పరివర్తనములకు, సామాజిక ...

★

భారత ప్రభుత్వము వారి జనసపరిగణ లెక్కల ననుసరించి మొత్తము దేశములో ...

ఆంధ్రమహాసభాధ్యక్షుల పర్యటనము

మంద్రాయి ప్రజల ఆహ్వానము

(విశేషరి)

జనగామ అజూరు ౧౫

౧౫ అజూరు ౧౩౪౭ ఫ. బుధవారమునాడు ఉదయం ౭ గంటలవేళ శ్రీయుత కొండా వేంకటరంగారెడ్డిగారు, పరిజనము (మా. హను మంతరావు, రా. నారాయణరెడ్డిగార్లు)తో స్వంత మోటారుబండిపైన పర్యటనమునకై బయలుదేరి, సుమారు ౯½ గంటలవరకు జనగామ స్టేషనువద్దకుపోయిరి. అప్పుడు జనగామతాలూకాలోని రైతుప్రముఖులగు శ్రీయుతులు రామప్పారెడ్డి, వరదారెడ్డిగార్లును: లదితరులును అధ్యక్షమహాశయులను కలిసికొని మాట్లాడిరి. పిదప వెంటనే బయలుదేరి అచ్చటికి ౨౩ మైళ్ల దూరమునవున్న:

మొంద్రాయి

గ్రామమునకు బయటనున్న రైసుమిల్లువద్దికి వచ్చిరి. అచ్చట స్థానికులగు రైతుప్రముఖులు ...

... గామలోనుండును. గ్రామస్థులు అవసరమైనప్పుడు వరినిపిలిపించుకొని పశువ్యాధులతో చికిత్స చేయించుకొనుచున్నారు. డాక్టరు చాల మంచివారని ప్రతీతిగలదు. ఇది సంతోషకరమగు విషయము. చెరువుక్రిందభూములకు పన్నులు ... ఖుష్కీభూమికి ౧౦ అణాలనుండి ... అణాలవరకును ఉన్నవి. ఖుష్కీ రెటువిషయములో శిస్తులు తేవుగాని, తరిబావులభూములకు ఖుష్కీ ధారాలు ఉండవలయునని యు, జేరితాలాబు భూములపన్నులు న్యాయమైన తగ్గవలెననియు గ్రామస్థులు కోరిరి, ఆర్థికకష్టములను ప్రజల దారిద్ర్యమును పంటలతక్కువను, ధరలమాంద్యములను అధ్యక్షునితో చెప్పకొనిరి. అధ్యక్షుడు వారి విన్నపములవిని, ఈవిషయమును ప్రభుత్వమువారి దృష్టికి యిదివరకే తెచ్చినామనియు దయామయులగు సర్కారుప్రభుత్వమువారును, మాలుశాఖామంత్రులును కార్యదర్శులునునగు సర్. టి.జె. టాస్కరు: ...గార్లు ఈవిషయమున శ్రద్ధగా నాలోచించుచున్నారనియు వారికి బోధించిరి.

తరువాత అధ్యక్షులు హరిజనవాడలోనికి ...

... యున్నను, వారలందించు పదార్థములను విక్రయించుటకై అంగళ్లును, పేటలును, సాధనములును కల్పింపబడవలెను. అప్పుడేగాని వారికి సరియైన యాదాయముకలిగి వారియార్థిక పరావలంబనము, నిరుద్యోగము తొలగజాలవు.

Look sharp! Look sharp!
Very few copies left.
H.S.L.C. Questions and answers
in Elementary Science
with a foreword by
Dr. KASI SYED MOINUDDIN
M.Sc. Ph.D (LONDON)
Professor of Chemistry and Head of the Science Department
Nizam College
Price Rs. 1-0-0
Andhra Sree Company
230, Sultan Bazar,
Hyderabad, Dn.

సుప్రసిద్ధ లోకానుగ్రహ కస్తూరి మాత్రలు ... సీసాలకి రూ౦-౪-౦. శ్రీసీతారామ ఔషధాలయం హైదరాబాదు ఏజంట్లు:—చకరారాలు ... హైదరాబాదు దక్కను

ఆనందమును పొందుటకు
ఒక కప్పు
కాఫీని
ఇండియా కాఫీ హౌస్
ఆబిద్ రోడ్, హైదరాబాదు దక్కనులో, త్రాగుడు

ఒక కప్పు కాఫీ 1 అణా
భోజనము, ఫలహారములు సరసమైన ధరలలో శుభ్రముగాను, సౌఖ్యముగాను ఉండును.

వచ్చినవి! వచ్చినవి!

హిందూస్థాన్ కంపెనీయొక్క తెలుగుభాషయందలి రెండుఫిలింరికార్డులు.

అరోరాఫిలిం గొప్పచిత్రమగు

"విప్రనారాయణ" పాటలు

మిస్ కంచనమాలా, మాస్టరు కస్తూరి నరసింగరావు

హెచ్ ౧౧౫౩౦	తెలుగుపాటలు	విప్రనారాయణఫిలిం
	,,	,,
హెచ్ ౧౧౫౩౧	తెలుగుపాటలు	విప్రనారాయణఫిలిం
	,,	,,


అరోరాఫిలింవారి ప్రతిభావంతమగు విప్రనారాయణయందలి అపూర్వకథానాయకులగు మిస్ కంచనమాలా, మిస్టర్ కస్తూరిగారు పైఫిలింనందలి యుత్తమ ఆనందకరమగు నాలుగుపాటలు హిందూస్థాన్ రికార్డులలో నింపినారు. నేటితెలుగు రికార్డులలో యివి అత్యుత్తములని తేల్చబడినవి. వినుటకు యోగ్యమైనవి.

ప్రతిరికార్డు వెల రెండురూపాయిల నాల్గణాలు

సోలు డిస్ట్రిబ్యూటరు

బి. జి. చిమ్మలిగి, జాంబాగు

అజీర్ణ శూలాలకు అమోఘమైన మందు


అజీర్ణశూల ప్రాణముతీయునంతబాధ ప్రతిరోజున కల్గించును. తిన్నది జీర్ణంకాదు. ఆకలికుండదు. కడుపు ఉబ్బరం త్రేపులు ... పులిత్రేపులువచ్చుట, గుండెలలోమంట, జబ్బు, కడుపులోపోటు, మలం రాళ్లుకట్టుటచే ప్రతిదినం ... యీ లక్షణములు ... 1, 2 పూటలలో ... మందు ఆలా ... గ్యారంటి 1 సీసా రు 10 వి. పి. 0-8-0 డాక్టర్ రక్షం ప్రదీప్ మెడికల్ హాల్ 252-బి. ... హైదరాబాదు.